ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27 : ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో జంగిలి కొండ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తిరుత్తమాల మురళీధర్‌స్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, నేడు అనేక రంగాల్లో రాణిస్తున్న ప్రముఖులందరూ ఒకప్పుడు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారేనన్నారు. అనంతరం మురళీధర్‌స్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సంఘం నాయకులు ఉపేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గీత, ఉమాదేవి పాల్గొన్నారు.

మురళీధర్‌స్వామి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

కురవి, సెప్టెంబర్ 27 : సీపీఎం సీనియర్ నాయకుడు, బలపాల గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. కురవి మండలం బలపాల గ్రామానికి చెందిన పిట్టల దర్గయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అంత్యక్రియల సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. చదువు లేకపోయినా బలపాల గ్రామ సర్పంచ్‌గా గెలిచి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లాలయ్య, ముండ్ల రమేశ్, నామ సైదులు, పాల వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, రాజు, సోమయ్య, రాజన్న, వీరయ్య, అశోక్, రామ్మూర్తి మోహన్, మండల కార్యదర్శి కోటయ్య, సుధాకర్, మల్సూర్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

దర్గయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వరద బాధితులకు బియ్యం పంపిణీ

డోర్నకల్, సెప్టెంబర్ 27 : ముల్కలపల్లి వరద బాధిత కుటుంబాలకు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ సహకారంతో ఏడు క్వింటాళ్ల 80 కిలోల బియ్యాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రుక్మాంధ రావు, ఎంపీవో మీర్జామున్వర్ భేగ్ పంపిణీ చేశారు. 131 కుటుంబాలకు ఇంటికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్, జీపీ సిబ్బంది శ్యామ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న జీపీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో

ఎంఈవోకు సన్మానం

డోర్నకల్, సెప్టెంబర్ 27 : డోర్నకల్ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన అంగోత్ లక్ష్మాను శుక్రవారం పీఆర్టీయూ నాయకులు ఎమ్మార్సీ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ప్రభుదాసు, మండల బాధ్యులు సీతారాములు, అంగోత్ రమేశ్, శ్రీధర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు సౌండ్ సిస్టం అందజేత

డోర్నకల్ : చిల్కోడు మోడల్ స్కూల్‌కు బీపీసీ చదువుతున్న నవ్య తండ్రి రావుల ఉపేందర్ రూ. 10 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం ప్రిన్సిపాల్ కృష్ణభానుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు దాతను అభినందించారు.

బాపూజీ చిత్రపటానికి పూల మాల వేస్తున్న కలెక్టర్



డోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

పోరాట యోధుడు బాపూజీ

- జిల్లావ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రముఖులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27 : స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అలుపెరగని పోరాటాలు చేశారని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ్‌ప్రతాప్, ఆర్ఐలు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ రమేశ్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకుడు కొత్త వీరన్న పాల్గొన్నారు.

బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిది

తొర్రూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో మండల పద్మశాలి సంఘం, బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. విశ్రాంతి భవన్ ముందు ఉన్న ఆయన విగ్రహానికి ఝాన్సీరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, విగ్రహ కమిటీ కన్వీనర్ ఈశ్వర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట :రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం అలుపెరగని పోరాటాలు చేశారని తహసీల్దార్ నాగరాజు అన్నారు. శుక్ర వారం బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ సంజీవ, ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకన్న, కర్ణాకర్ పాల్గొన్నారు.

బాపూజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

దంతాలపల్లి : తెలంగాణ పోరాటయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీడీవో వివేక్‌రామ్ అన్నారు. శుక్రవారం బాపూజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అప్సర్‌పాషా, పద్మశాలి సంఘం నాయకులు సోమేశ్, సత్యనారాయణ, సతీశ్, రాజేశ్, వీరస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు, సెప్టెంబర్27 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, (చిన్నగూడూరు మాజీ ఎంపీపీ పద్మ భర్త) మాజీ సర్పంచ్ వల్లూరి వెంకటరెడ్డి (61) గురువారం రాత్రి హైదరాబాద్‌లో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతి రాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్‌రెడ్డి కొడుకులు ప్రదీప్‌రెడ్డి, చెన్నారెడ్డిని ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు జయ్యారం గ్రామానికి తరలివచ్చి వెంకట్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్ రావు, మాజీ ఎంపీపీలు శారద, వెంకన్న, మున్సిపల్ చైర్మన్లు సింధూరాకుమారి, రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ వెంకన్న, నాయకులు రాంసింగ్, మంగపతిరావు, ఉపేందర్, రాంబాబు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి

నాలలపై నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు

కేసముద్రం, సెప్టెంబర్ 27 : మండల కేంద్రంలోని సంతోష్‌నగర్ కాలనీ, అమరవీరుల స్తూపం, అంబేద్కర్ సెంటర్, మార్కెట్ సెంటర్‌లో, ఉప్పరపల్లి రోడ్డులో నాలాలపై నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇచ్చినట్లు ఈవో అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో నాలాలపై ఇండ్లు నిర్మించడం వల్ల వరద నీరు దుకాణాల్లోకి పోయి నష్టం జరుగుతున్నదన్నారు. నాలా సుమారు 20 ఫీట్ల వెడల్పు ఉన్నట్లు గుర్తించామని, ఆక్రమించుకొని సుమారు 200 మంది ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 62మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఏడు రోజుల్లో ఇండ్లు ఖాళీ చేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

పాకాల ఏరుపై బ్రిడ్జి నిర్మించాలని ధర్నా

గార్ల, సెప్టెంబర్ 27 : పాకాల ఏరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరు వద్ద సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానకాలంలో రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు కుంట లక్ష్మీనారాయణ, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

పాకాల ఏరు వద్ద ధర్నా చెస్తున్నసీపీఐ నాయకులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బయ్యారం, సెప్టెంబర్ 27: ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని జిల్లా కార్యవర్గ సభ్యుడు మండా రాజన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మాటలను నమ్మి గెలిపిస్తే ఏడాది కావొస్తున్నా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, వెంక న్న, శ్రీను, పుల్లయ్య పాల్గొన్నారు.

మరిన్ని గ్రామాలకు రుణాలు

గూడూరు, సెప్టెంబర్ 27 : పీఏసీఎస్ ద్వారా గుండెంగ, గాజులగట్టు, మధనాపురం గ్రామాల రైతులకు రుణాలు అందిస్తామని చైర్మన్ చల్లా లింగారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రూ.4.59కోట్ల రైతు రుణాలు మాఫీ అయ్యాయని, వీటిని తిరిగి రెన్యువ్ చేసినట్లు తెలిపారు. రూ.8.43కోట్లతో పరపతి సంఘం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 26వ తేదీ వరకు 34,063 బస్తాల ఎరువులను రైతులకు అమ్మినట్లు తెలిపారు.

టీపీటీఎఫ్ మండల కమిటీ

కొత్తగూడ, సెప్టెంబర్27 : టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తగూడ ఎంయూపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యక్షుడిగా ఎంపీపీఎస్ ఓటాయికి చెందిన ఉపాధ్యాయుడు యాదగిరి, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎంపీపీఎస్ బూర్గుగంపు ఉపాధ్యాయురాలు కీర్తిప్రియ, ప్రధాన కార్యదర్శిగా ఎంచగూడెం ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయుడు నర్సింహారావు, కార్యదర్శులుగా టీడబ్ల్యూపీఎస్ వేలుబెల్లికి చెందిన ఉపాధ్యాయుడు సూర్యనారాయణ, ఎంపీపీఎస్ వాల్యాతండాకు చెందిన ఉపాధ్యాయుడు రవి, కిష్టాపురం ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు రేణేశ్వర్ ఎంపికయ్యారు.

చిల్కోడు జడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్

డోర్నకల్ : చిల్కోడు జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం హెచ్ఎం వీరభద్రారావు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాలపై అవగాహన కల్పించేందుకే మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ అజీజ్, పద్మ, సురేందర్, రమేశ్, శ్రీనివాస్, అరుణ, హిందీ రమేశ్ పాల్గొన్నారు.

రసాభాసగా అత్యవసర గ్రామసభ

కురవి, సెప్టెంబర్ 27 : కురవి మండల కేంద్రంలో కురవి పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన అత్యవసర గ్రామసభ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాగ్వాదంతో రసాభాసగా మారింది. కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రూ.20 లక్షల పనుల కోసం గ్రామసభ నిర్వహించారు. ఒక్కరోజు ముందు సమాచారం ఇచ్చి గ్రామసభ నిర్వహించడం సరికాదని, సమయం ఇవ్వాలని, సభను వాయిదా వేయాలంటూ మాజీ గ్రామ ఉపసర్పంచ్ సంగెం భరత్, బీఆర్ఎస్ నాయకులు ఇరుగు వెంకన్న, వినోద్, బీజేపీ నుంచి నాగరాజు అధికారులతో వాగ్వాదానికి దిగారు. సమావేశం ఎందుకు త్వరగా ఏర్పాటు చేయాల్సి వచ్చిందో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, కార్యదర్శి విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా భూములను లాక్కుంటున్నారు..

బాధిత రైతుల ఆవేదన

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27 : పట్టణ శివారులోని బాబూనాయక్ తండా వద్ద గల గిరిజన భూముల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భూముల వద్దకు వెళ్తున్న రైతులను అడ్డుకున్నారు. బాధిత రైతులు బానోత్ నర్సింగ్, లక్ష్మి, దేవి, లచ్చి మాట్లాడుతూ.. పోలీసులు కావాలనే తమ గిరిజన భూములపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. గతంలో హోంగార్డ్‌లకు ఇచ్చిన భూమిలో ఎస్సీ కార్యాలయం కట్టి, ఇప్పుడు లావని పట్ట ఉన్న తమ భూములను హోంగార్డ్‌లకు ఇస్తామంటూ తమను ఇబ్బందులను గురి చేస్తున్నారని అన్నారు. తమ కుటుంబాలు ఈ భూములపైనే ఆధారపడి ఉన్నామని, తగిన న్యాయం చేయాలని కోరారు.

బాబూనాయక్ తండా గిరిజన మహిళా రైతులు

కానిస్టేబుల్ మృతితో విషాదఛాయలు

తొర్రూరు, సెప్టెంబర్ 27: తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న దబ్బెట విజేందర్ మామునూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానికంగా విషాదం అలుముకున్నది. విజేందర్ నాలుగేళ్లుగా తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. అందరితో కలివిడిగా ఉండే కానిస్టేబుల్ మృతిని సహచర పోలీసులు జీర్ణించుకోలేకపోయారు. ఎస్సీ సుధీర్ రాంనాథ్ కేకన్, తొర్రూరు సీఐ జగదీశ్, ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

బయ్యారం : మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు ఊకల్‌కు వెళ్లి శంకర్‌నాయక్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, మురళీకృష్ణ, శరత్, వినోద్ పాల్గొన్నారు.

ప్రేమించి మోసం చేసిన వ్యక్తి అరెస్టు

నర్సింహులపేట, సెప్టెంబర్ 27: ప్రేమించి మోసం చేసిన ఒకరిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వంతడపల గ్రామానికి చెందిన గడ్డం కల్పన అదే గ్రామానికి చెందిన ముండ్ల మహేశ్ రెండేళ్ల క్రితం ప్రేమించుకున్నారు. కాగా, సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కల్పనకు 9 నెలలక్రితం వివాహం చేశారు. కానీ తన ప్రేమను వదులుకోలేని కల్పన ఆగస్టు 29న మహేశ్ ఫోన్ చేసి తొర్రూరుకు రమ్మనడంతో వచ్చింది. తాను కూడా పెండ్లికి నిరాకరించడంతో కల్పన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి మహేశ్‌ను అరెస్టు చేశారు. కాగా, మనస్తాపం చెందిన కల్పన పురుగుల మందు తాగినట్లు సమాచారం.

నేడు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు కలెక్టరేట్‌లోని డీఈవో కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని డీఈవో రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 142 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఘర్షణలో ఇరువర్గాలపై కేసు

బయ్యారం : గంధంపల్లిలో గత బుధవారం రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య జరిగిన తోపులాట, ఘర్షణలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ భార్య కృష్ణ కుమారి ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకులు సురేశ్, మధన్, రవి, రాంబాబు, పుల్లయ్యపై, కాంగ్రెస్ నాయకుడు మధన్ ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ నాయకులు మురళీకృష్ణ, రాజేశ్, రాము, రమేశ్, యాకయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వడ్డేకొత్తపల్లిలో అధికారుల విచారణ

ఆడబిడ్డను అమ్ముకున్నట్లు ఓ కుటుంబంపై ఆరోపణలు

పెద్దవంగర, సెప్టెంబర్ 27 : వడ్డేకొత్తపల్లిలో ఓ కుటుంబం ఆడపిల్లను అమ్ముకున్నట్లు ఆరోపణలు రావడంతో శుక్రవారం సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్ నాగవాణి, ఐసీడీఎస్ అధికారులు గ్రామంలోని ఆ ఇంటికి విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించారు. తాము తమ దగ్గరి బంధువులకు ఇచ్చామని, పుట్టిన బిడ్డను ఎవరికీ అమ్ముకోలేదని తల్లిదండ్రులు తెలిపినట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. పుట్టిన బిడ్డను శనివారం మీ ముందు ఉంచుతామని తల్లిదండ్రులు చెప్పినట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, సిబ్బంది వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

మహబూబాబాద్ రూరల్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ముత్యాలమ్మ ఆశ్రమ పాఠశాలలో ఆయన పీడీఎస్‌యూ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పీడీఎస్‌యూ 50 వసంతాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణి, ప్రవళిక, మంజుల, జ్యోతి, రమ, సాత్విక పాల్గొన్నారు.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27 : పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యాటక రంగంపై ప్రభుత్వాలు దృష్టిసారించాలని, మన పరిసర ప్రాంతాల్లో ఉన్న చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు సాంబశివరావు, వినోద్‌కుమార్, రాజశేఖర్, నాగరాజు, వంశీ పాల్గొన్నారు.

పాతతండాలో ఓట్లు గోల్‌మాల్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 27: మండలంలోని పాతతండా గ్రామ పంచాయతీ ఓట్లను రాజకీయ ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శి అశోక్ గోల్‌మాల్ చేశాడని తండావాసులు శుక్రవారం కేసముద్రం ఎంపీడీవో ఉదయశ్రీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ.. తమ గ్రామంలోని 3వ వార్డులో గతంలో 70 ఓట్లు ఉండేవని, ఇప్పుడు వాటిని రాజకీయ ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శి 25 ఓట్లను 4వ వార్డులోకి, మరో 45 ఓట్లను ఇదే జీపీలోని ఉమ్లాతండాలో కలిపారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సవరించాలని కోరారు. ఎంపీడీవో ఉదయశ్రీని వివరణ కోరగా.. పాతతండా వాసులు ఓట్ల గోల్‌మాల్‌పై శుక్రవారం ఫిర్యాదు చేశారని, విషయాన్ని డీపీవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

'వెల్ఫేర్ బోర్డును ప్రైవేటీకరణ చేయొద్దు'

కేసముద్రం, సెప్టెంబర్ 27 : భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం తగదని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా పింఛన్లు, స్కాలర్‌షిప్‌ల వంటి సంక్షేమ పథకాలను అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.., తన బాధ్యతల నుంచి నుంచి తప్పుకొని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం సరికాదన్నారు. ప్రైవేటీకరణ ఆలోచనను ఉప సంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రమేశ్, బాలు, కుమారస్వామి, మల్సూర్, తార, మంగ్య పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదివించాలి

కేసముద్రం: అమ్మాయిలను ఉన్నత చదువులు చదివించాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ మహేశ్వరి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలను నిర్మూలించాలని, పిల్లల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సభ్యులు అరుణ, సంధ్యారాణి పాల్గొన్నారు.

మార్కెట్‌కు 3 రోజులు సెలవు

కేసముద్రం, సెప్టెంబర్ 27: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు నేటి నుంచి మూడు రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28, 29 తేదీల్లో సాధారణ సెలవులు కాగా.., 30న సోమవారం హమాలీ కార్మికుల కోరిక మేరకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

గూడూరు, సెప్టెంబర్ 27 : ములుగు జిల్లాలో అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాష్